

2లో

## మంతనాలమ్మ ఆలయంలో బూదాల దంపతుల పూజలు


RK అగ్ని న్యూస్

The Power Of Truth

9441533080 - 8309890844

డిసెంబర్ : 29 శుక్రవారం సంపుటి : 27 సంచిక : 285



# అన్నా కు మద్దతుగా తరలివస్తున్న అభిమానులు

- రాజీనామాలు చేస్తామంటున్న పలువురు నాయకులు
- సున్నితంగా వారిస్తున్న ఎమ్మెల్యే అన్నా

(అగ్ని న్యూస్ ప్రతినిధి, మార్కాపురం)

గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు బుధవారం చేసిన ప్రకటన రాజకీయ వర్గాల్లో పెను తుఫాను లేపింది. ముఖ్యంగా గిద్దలూరు నియోజకవర్గంలోని అన్నా అభిమానులు,ఆయన నిర్ణయాన్ని ఏమాత్రం సమర్ధించడం లేదు. నిర్ణయాన్ని వాపసు తీసుకోవాలంటూ బుధ, గురువారాల్లో వేలాదిగా అభిమానులు మార్కాపురంలోని ఎమ్మెల్యే రాంబాబు ఇంటికి చేరుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా పలువురు మండల నాయకులు మాట్లాడుతూ మీరు ఎమ్మెల్యేగా పోటీ చేయకపోతే మేము కూడా పార్టీకి పదవులకు రాజీనామా చేస్తామంటూ ఆయన ఎదుట స్పష్టం చేశారు. దీనిపై రాంబాబు సున్నితంగా వారిని మందలిస్తూ నేను కూడా పార్టీలోనే ఉంటున్నా, పార్టీని విడిపోవడం లేదు,కేవలం ఎన్నికల్లో పోటీ చేయనని మాత్రమే చెప్పా అంటూ స్పష్టం చేశారు. పలు గ్రామ మండల నాయకులు రాంబాబుకు మద్దతుగా తరలి వస్తుండడంతో మార్కాపురం లోని ఆయన స్వగృహం కిటకిటలాడుతుంది. మరో పక్క అధిష్టానం రాంబాబు వైఖరిపై ఎటువంటి నిర్ణయం తీసుకోకపోవడం, ఎటువంటి కామెంట్ చేయకపోవడం గమనార్హం.





# టికెట్ వస్తుందా..రాదా ...!!

## - సీఎం క్యాంప్ కార్యాలయానికి వైసిపి ఎమ్మెల్యేల పరుగులు



అగ్ని న్యూస్, అమరావతి:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి వాళ్ల పార్టీ ఎమ్మెల్యేలను పరుగులు పెట్టిస్తున్నారు. ప్రతిపక్షాల కంటే ముందుగా 2024 ఎన్నికల్లో తమ పార్టీ ఎమ్మెల్యే టికెట్లను ప్రకటించాలని ప్రయత్నిస్తున్నట్లు తెలియవచ్చింది.ఇందులో భాగంగా

2లో

# భూమి మీద హెచ్చరిక

## బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు




2లో

## అంగన్వాడీల అమోదయోగ్యమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలి



అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్ర వ్యాప్తంగా గత 17 రోజులుగా అంగన్వాడీల సమ్మె జరుగుతున్న దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా గర్భిణీ, బాలింతలకు పౌష్టికాహారం అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్వాడీలను చర్చలు జరిపి వారి న్యాయమైన, అమోదయోగ్యమైన కోర్కెలను తీర్చాలనియంపిజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ ,రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మార్కాపురం సబ్ కలెక్టర్ ఆఫీసుఎదురుగా నిర్వహిస్తున్న అంగన్వాడీల సమ్మెకు మద్దతుగా మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఅంగన్వాడీలు గత 17 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉండటంతో గర్భిణీ,బాలింతలకు పౌష్టికాహారం అందక ఇబ్బందులు గురౌతున్నారని, అలాగే చిన్న పిల్లలు విద్యాభ్యాసానికి దూరంగా ఉంటున్నారని,ప్రభుత్వంలోకి రాకముందు ఒకమాట ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత మరోమాటమాట ఇచ్చి మడమ తిప్పిన ఘనత ఒక జగన్మోహన్ రెడ్డికి సాధ్యమన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుసరించి అంగన్వాడీలకు గ్రాట్యుటీ మరియు ప్రమోషన్స్ఇవ్వాలని, వారికి ప్రభుత్వంఇస్తున్న సంక్షేమ పథకాలను వర్తింప జేయాలని, ప్రభుత్వం వెంటనే వారితో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని అన్నారుఈ కార్యక్రమంలో యంపిజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ రసూల్, జిల్లా అధ్యక్షులు షేక్ ఖాశిం, జిల్లా సహాయ కార్యదర్శి పిమహబూబ్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు షేక్ అమీర్, షేక్ ఉమర్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

పంతులు
మెస్
యన్.యస్.నగర్, మార్కాపురం
టి.శివకేశవ
9885934854, 6281798511

## మంతనాలమ్మ ఆలయంలో బూదాల దంపతుల పూజలు

అగ్ని న్యూస్, దోర్నాల: పెద్ద దోర్నాల మండలం పెద్ద మంతనాలలో మంతనాలమ్మ తల్లి అమ్మవారి దేవస్థానమును ఎర్రగొండపాలెం నియోజకవర్గ నాయకురాలుబూదాల అజితారావు దంపతులు దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. వీరి వెంట పుచ్చకాయల చౌదరి, రావూరి సుబ్బారావు,షేక్ జబ్బార్ ,కొర్రపోలు సుందర్, ముండ్ల దయాకర్, మహబూబ్ షరీఫ్, కొఠారి ప్రభుదాస్, నసరయ్య, వినుకొండ ప్రకాశ్ తదితరులున్నారు.

# టికెట్ వస్తుందా..రాదా ...!!

రాష్ట్ర వ్యాప్తంగా ఒకరి వెనక ఒకరు ఎమ్మెల్యేలంతా తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయానికి పరుగులు పెడుతున్నారు. వారితో పాటు అసమ్మతి నేతలు కూడా జగన్మోహన్ రెడ్డిని కలిసి తమ అభిప్రాయాలు చెప్పాలని ప్రయత్నిస్తున్నారు. మొత్తానికి సీఎం క్యాంప్ కార్యాలయంలో సందడి నెలకొంది.తాడేపల్లి లోని సీఎం క్యాంపు కార్యాలయానికి పలువురు ఎమ్మెల్యేలకు పిలుపు రావడంతో నియోజకవర్గాల్లో ఇన్ చార్జ్ల మార్పుపై సీఎం జగన్ కసరత్తు కొనసాగుతుంది. సీఎం కార్యాలయానికి వచ్చిన వారిలో విశాఖ సౌత్ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్, పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు,ఏలూరు జిల్లా దెందులూరు ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి, కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి, మంత్రి, రీజినల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి లు ఉన్నారు.

## భూమి మీద హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు

అగ్ని న్యూస్, తర్లుపాడు: మండలం లోని కేతగుడిపి గ్రామ సర్వే నం 211 లో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని తహశీల్దార్ పరిశీలించి వెంటనే స్పందించి సంబంధిత అధికారులను హెచ్చరిక బోర్డ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తహశీల్దార్ ఆదేశాల మేరకు కేతగుడిపి వీఆర్వో రంగయ్య హెచ్చరిక బోర్డ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భూ ఆక్రమణ పై అగ్ని న్యూస్ కథనం ప్రచురించింది.ఈ కథనం తో రెవెన్యూ అధికారులు స్పందించి,హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.

## వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న జనసేనాని కాశీనాధ్



అగ్ని న్యూస్, యర్రగొండపాలెం: మండలకేంద్రం పుల్లలచెరువుగ్రామం నందు ఎర్రగొండపాలెం నియోజకవర్గ జనసేన నాయకులు తోట కాశీరామ్ తండ్రి ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంఛార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసులు, మార్కాపురం నియోజకవర్గ జనసేన నాయకులు బొందిలి కాశీరాం సింగ్,రామకృష్ణ, శ్రీను,ఎర్రగొండపాలెం నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్ - 18 మద్యం సీసాలు స్వాధీనం

అగ్నిన్యూస్,మార్కాపురం:పట్టణంలో అక్రమంగా మద్యంఅమ్ముతున్నారన్న సమాచారం తెలుసుకున్న పోలీసులు స్థానిక పూల సుబ్బయ్య కాలనీ ఆర్చి దగ్గరలో ఉప్పుతులపాండు అనే వ్యక్తి అక్రమంగా విక్రయిస్తున్న 18 మద్యంబాటిళ్ల ను స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్ట్ చేశారు.

# సీఎం జగన్ కు ఉత్తరాలు రాసిన అంగన్వాడీలు



అగ్ని న్యూస్, కంభం: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అంగన్వాడీలు సి యం జగన్ కు ఉత్తరాలను రాశారు. పట్టణంలోని కందులాపురం సెంటర్లో అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్త సమ్మెపిలుపులో భాగంగా పోస్టు కార్డు ఉద్యమం గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు సిఎం జగన్మోహన్ రెడ్డికి పోస్ట్ కార్డులు పంపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అంగన్వాడీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ఉత్తరాల్లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ షేక్ అన్వర్ భాష, సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం:కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో  గురువారం ఘనంగా నిర్వహించారు. ఏపీసిసి సభ్యులు, ఎర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీని యోజకవర్గ ఇన్చార్జి మెడబలిమి వెంకటేశ్వరరావు పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలకు కాంగ్రెస్ శ్రేణులకు,అందరికీ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ అవతరించిందని ఆనాటి నుంచి దేశ సమగ్రతను కాంగ్రెస్ కాపాడుతూ వచ్చిందన్నారు మహాత్ముడు మరణించినా ఆయన స్ఫూర్తిని కాంగ్రెస్ కొనసాగిస్తోందని,ఉక్కుమహిళ ఇందిరా గాంధీ పరిపాలనలో సమూల మార్పులు తీసుకొచ్చారని దేశ సమగ్రతను కాపాడటంలో విదేశీ శక్తులకు వ్యతిరేకంగా ఇందిరాగాంధీ పోరాడారని కొనియాడారు.నేతలను బలిగొన్నా దేశ ప్రజల కోసందేశ అభ్యున్నతికి రాజీవ్ గాంధీ ఎంతో కృషి చేశారన్నారు ప్రపంచ దేశాల ముందు శక్తివంతమైన దేశంగా భారత్‌ను నిలబెట్టారన్నారు.భారతదేశ ప్రాథమిక స్ఫూర్తిపై నిరంతరం దాడి జరుగుతోందని దేశవ్యాప్తంగా విద్వేషాలు రెచ్చగొట్టబడుతూ ద్రవ్యోల్బణం, నిరుద్యోగంతో ప్రజలు కొట్టుమిట్టాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదనీ కాంగ్రెస్ పార్టీని కలుపుకొని పోవడానికి యువత, మహిళలు అణగారిన వర్గాలు మేధావులను కలుపుకొని ద్రవ్యోల్బణం నిరుద్యోగం మరియు ద్వేషానికి వ్యతిరేకంగా పోరాడటానికి మాతో కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గెంపూడి బాలకృష్ణారెడ్డి, అచ్యుతరావు, దాసు, భాష, రెహమాన్, మంత్రుల నాయక్,పెద్దబాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - శిక్షణ డిఎస్పీ శహబాజ్



అగ్ని న్యూస్,మార్కాపురం: సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శిక్షణ డిఎస్పీ శహబాజ్ తెలిపారు.మండలంలోని బిరుదులనరవ గ్రామంలో శిక్షణ డిఎస్పీ శహబాజ్, గ్రామీణ ఎస్ఐ వెంకటేశ్వర్లు నాయక్,పోలీసులు పర్యటించారు. ఈ సందర్భంగా ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు అడిగితే ఇచ్చి మోసపోవద్దని, గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే స్థానిక పోలీసులకు గానీ డయల్ 100కు గాని ఫోన్ చేయొచ్చనీ శిక్షణ డిఎస్పీ శహబాజ్ సూచించారు.

# మార్కాపురంలో కాంగ్రెస్ పార్టీ 139 వ వ్యవస్థాపక దినోత్సవం



అగ్ని న్యూస్,మార్కాపురం: ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ 139వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా పట్టణంలోని పూల సుబ్బయ్య కాలనీలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి కేకును కట్ చేసి కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు పీ. రెహనా భాను, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ నాగూర్ లు మాట్లాడుతూ 1885 డిసెంబర్ 28వ తేదీన ఆవిర్భవించిన కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని బ్రిటిష్ వారి దాస్య శృంకలాల నుండి భారతదేశానికి విముక్తి కలిగించడంలో కాంగ్రెస్ పార్టీ మహెూన్నత ఉద్యమాన్ని నడిపిందని ఎంతోమంది అమరులయ్యారని ఆనాటి నెహ్రూ ,ఇందిరా గాంధీ హయాం నుండి నేటి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వరకు కాంగ్రెస్ పార్టీ దేశంలో అనేక సంస్కరణలు చేపట్టి రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు ,మహిళలు బడుగు ,బలహీన వర్గాల వారి సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పాటుపడిందని దేశ సమైక్యత సమగ్రతను కాపాడటానికి ఇందిరా గాంధీ రాజీవ్ గాంధీలు బలిదానాలు చేశారని వారు అన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించుకుంటున్నారని రానున్న రోజుల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ నూరుల్లా ఖాన్, షేక్ పెద్ద నాగూర్, పి అజ్మతుల్లా ఖాన్, పి. ఖురేషి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## 16వ రోజు కొనసాగిన అంగన్వాడీల నిరవధిక సమ్మె...



**- సమ్మెకు మద్దతు పలికిన రైతు సంఘం**

అగ్ని న్యూస్, గిద్దలూరు:రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న నిరవధిక సమ్మె 16వ రోజు కొనసాగింది. ఈ సమ్మెకు మద్దతుగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గిద్దలూరు ఏరియా కమిటీకన్వీనర్ వి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలపై గత 16 రోజుల నుంచి సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా బెదిరింపు ధోరణితో వ్యవహరించడం సరైనది కాదన్నారు. ప్రతి కార్మికుడికి ఉద్యోగికి పెన్షన్ అనేది హక్కు అని కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని చట్టమని ఆ చట్టాన్ని అమలు చేయకుండా కాలయాపన చేయడం ప్రభుత్వాలకు తగదని అన్నారు.అనంతరం అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు 16 రోజుల నుంచి చేస్తున్న సమ్మెను సీఎం జగన్ మోహన్ రెడ్డికి తెలిసే విధంగా పోస్ట్ కార్డులు రాయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు డి స్వర్ణ, వరలక్ష్మి, రవణమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## మూడవ రోజు కొనసాగిన మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికుల నిరవధిక సమ్మె



అగ్ని న్యూస్,గిద్దలూరు: రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పిలుపునిచ్చిన నిరవధిక సమ్మె గిద్దలూరు మున్సిపాలిటీలో మూడవరోజు కొనసాగింది. ఈ సందర్భంగా చెవిలో పువ్వు పెట్టుకొని నిరసన తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి నాగయ్య ఎం మౌలాలి మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీని అమలు చేయాలని మున్సిపల్ కార్మికులు అనేక పోరాటాలు చేసినా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కారం చేయని యెడల విధిలేని పరిస్థితిల్లో సమ్మె చేయాల్సి వచ్చిందని అన్నారు.ప్రభుత్వం మున్సిపల్ కార్మిక సంఘాలతో చర్చలు జరిపి న్యాయమైన కోరికలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిఐటియు నాయకులు టి ఆవులయ్య మాట్లాడుతూ కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు హెల్త్ అలవెన్స్ అమలు చేయాలని, కోవిడ్, వరదలు తదితర సందర్భాలలో తీసుకున్న అదనపు సిబ్బందిని అందరినీ ఆప్కాస్ లో చేర్చాలని వారికి కూడా కనీస వేతనం అమలు చేయాలని రిటైర్డ్ అయి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉపాధి చూపించాలని 60 సంవత్సరాలు నిండిన వర్కర్ కి పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గిద్దలూరు ఏరియా కన్వీనర్ రామకృష్ణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాపయ్య, డి వెంకటయ్య, పి రవి, చంటయ్య,రోజమ్మ తదితరులు పాల్గొన్నారు.




Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)